## కార్మికులకు అండగా ఉంటా

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 20 : పారిశ్రామిక వాడలోని కార్మికులకు కష్టమొస్తే అండగా ఉండి ఆదుకుంటానని బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నాయకుడు రవి సింగ్ అన్నాడు. మేడ్చల్ నియోజకవర్గంలోని కాలకల్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఫ్లెక్సిబో కంపెనీలో రాందేవ్‌కుమార్ కార్మికుడిగా పనిచేసి కొద్దికాలం క్రితం ఉద్యోగాన్ని వదిలాడు. కాగా యాజమాన్యం అతనికివ్వాల్సిన జీతం డబ్బులు ఇవ్వకపోవడంతో బాధితుడు రవిసింగ్‌ను ఆశ్రయించాడు. శుక్రవారం కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి అతనికి రావాల్సిన జీతం డబ్బులను ఇప్పించాడు. ఈ మేరకు బాధితుడు రవిసింగ్‌కు కృతజ్ఞతలు తెలిపాడు. కార్యక్రమంలో శ్రీనివాసచారి, మనోజ్‌కుమార్, అనీల్‌కుమార్ లు ఉన్నారు.


**CAUTION NOTICE**

The General Public are hereby cautioned and informed that my clients, viz., **1) G. BALA KRISHNA,** S/o. LATE G. Veeraiah, **2) Sri G.Lachaiah,** S/o. G. Mysaiah, **3) Sri G.ASHOK,** S/o. G Lachaiah, **4) Sri G. SRINU,** S/o. G Lachaiah, **5) Sri G. SHANKAR,** S/o. G Lachaiah, **6) Sri G. NAGARAJU,** S/o. G Mallaiah, **7) Sri G. NARSING RAO,** S/o. G Mallaiah, **8) Smt G PEDDA LAXMAMMA,** W/o. G Narasimha and **9) Smt G.LAXMI,** W/o. Late Pochaiah, all are residents of Nizampet Village, Quthbullapur Mandal, RR Dist, Telangana State., along with other members viz., **1) G. Veeraiah,** S/o. Late Mysaiah, **2) G. Satyanarayana, S/o. Late G. Veeraiaih, 3) G. Suresh, S/o. G. Lachaiah** & **4) G. Narsimha, S/o. G.Pachaiah,** had executed GPA on 25/07/2015 in favour of **M/s SSR Infra Rep.,** by its Managing Partner Sri S.S. Raju, S/o. Late S. Subbaiah having Regd. Office. Flat No. 601, Subham Residency 57, Income Tax Colony, Mehidipatnam, Hyderabad-5000 28, 2015 and the same was got registered at joint Sub Registrar I Hyderabad (RO) vide., Regd. GPA bearing Doc.No. 298 of 2015,Dt.29/07/2015,with respect to **the Land Property admeasuring to extent of Ac. 16-00 Gts in Sy. No: 186, situated at Nizampet Village, Quthbullapur Mandal, R.R. Dist, Telangana state.** That being so some principal executants No. 1,3, 8, and 13 parties to the GPA, viz., **1) G.Veeraiah, S/o. Late Mysaiah, 2) G. Satyanarayana, S/o. Late G. Veeraiaih, 3) G. Suresh, S/o. G. Lachaiah** & **4) G. Narsimha, S/o.G.Pachaiah,** have passed away on different dates and the same was intimated and conveyed to the GPA Holder, since death of some Principal Executants, the regd., GPA bearing Doc. No. 298/2015, becomes invalid and in operative in the eyes of law and my clients have also got issued a Legal Notice for cancellation of the Regd., GPA bearing Doc. No. 298/2015 to the GPA Holder.

Therefore the General Public hereby informed and cautioned not to enter into any transaction with **M/s SSR Infra with respect to the above mentioned Land Property,** in spite of this caution notice, if any one enters into any **AGREEMENTS or DEEDS** in respect of the above mentioned Land property the same shall be at their own risk and not binding on my Clients.

**Sd/- B.VAMSIKRISHANA, M.AJAYKUMAR**
Advocate & Associates
#Flat No. 404, Narayana Heights, Feel Khana, Hyderabad. Cell: 9000955369, 9866032710, 7207827383


# బీఆర్ఎస్‌తోనే అద్భుత ప్రగతి

### బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకుంటున్న ఇతర పార్టీల నేతలు



ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ, టీడీపీ నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 20 : సీఎం కేసీఆర్ నాయకత్వంలో పదేండ్ల కాలంలోనే తెలంగాణ రాష్ట్ర అద్భుత ప్రగతిని సాధించిందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో కేపీహెచ్‌బీ కాలనీ బీజేపీ, టీడీపీ పార్టీలకు చెందిన బోగాది శ్రీనివాస్‌రావు, గంధం బాల కృష్ణ, గంధం పృథ్వీ, రాకేశ్‌రెడ్డి, ప్రభాకర్ చౌదరి, కొమ్మనబోయిన నాగసురేశ్, ఆంజనేయ చౌదరితో పాటు యాభై మంది యువకులు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ.. కూకట్‌పల్లి నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేశామని ఇప్పటికే 90శాతం సమస్యలు పరిష్కారమయ్యాయని మిగిలిన సమస్యలు కూడా పరిష్కరించేందుకు పనులు చేపట్టినట్లు తెలిపారు. అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, ఇన్‌చార్జి అడుసుమల్లి వెంకటేశ్వర్‌రావు, రాజేశ్‌రాయ్ ఉన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిన తలారి రాము..

మేడ్చల్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి తలారి రాము కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## మరోసారి గులాబీ జెండా ఎగురవేయడం ఖాయం

బాలానగర్, అక్టోబర్ 20 : కూకట్‌పల్లిలో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బాలానగర్ డివిజన్‌కు చెందిన బూత్ కమిటీ సభ్యుల సమావేశం సామ్రాట్ ప్రెసిడెన్సీలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఇందిరానగర్, రాజీవ్‌గాంధీనగర్, శ్రీశ్రీనగర్, ఎన్టీఆర్‌నగర్‌లకు చెందిన 7 బూత్‌లకు చెందిన కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడులూ కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు చేసిన అభివృద్ధి పనులే ఆయన గెలుపుకు నాంది పలుకుతాయని తెలిపారు. బాలానగర్ డివిజన్‌లో మాధవరం కృష్ణారావుకు అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దర్శనం శాకయ్య, ఎండీ ఖాజా, గోవు వెంకట్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

## కోలాహలంగా బతుకమ్మ వేడుకలు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 20 : కూకట్‌పల్లి గ్రామంలో బతుకమ్మ వేడకలు కోలాహలంగా సాగుతున్నాయి. గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక్కచోటికి చేర్చి.. శ్రీరామరామ ఉయ్యాలో.. జయరామరామ ఉయ్యాలో అంటూ బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. గ్రామంలోని పలుచోట్ల చౌరస్తాలలో బతుకమ్మ ఆటలతో సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను రంగధాముని చెరువులో నిమ్మజనం చేసి ప్రసాదాన్ని స్వీకరించారు.



జేఎన్‌టీయూహెచ్‌లో బతుకమ్మ వేడుకల్లో వీసీ నర్సింహారెడ్డి, గోవర్ధన్, తారాకల్యాణి, వెంకటేశ్వర్‌రావు, అరుణకుమారి



కూకట్‌పల్లి గ్రామంలో..



**జేఎన్‌టీయూహెచ్‌లో..**

జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో బతుకమ్మ వేడుకలు ఘనంగా సాగాయి. శుక్రవారం ఈ వేడుకలను వర్సిటీ వైస్‌చాన్స్‌లర్ కట్టా నర్సింహారెడ్డి, రెక్టార్ గోవర్ధన్, ఇన్‌చార్జి రిజిస్ట్రార్, తారాకల్యాణి లు ప్రారంభించారు. అనంతరం మహిళా అధ్యాపకులు, ఉద్యోగులు, సిబ్బంది బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. ఈ వేడుకల్లో పరీక్షల విభాగాధిపతి వెంకటేశ్వర్‌రావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్ అరుణకుమారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలానగర్ పీహెచ్‌సీ వైద్యుల పనితీరు సంతృప్తి కరం

బాలానగర్, అక్టోబర్ 20 : బాలానగర్ డివిజన్ పరిధి వినాయక్‌నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు సురక్షితంగా కాన్పులు చేస్తున్నారని కూకట్‌పల్లి జోన్ డీఎంఅండ్‌హెచ్‌వో రాంకుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం బాలానగర్ పీహెచ్‌సీని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదే సమయంలో ఓ మహిళకు డెలివరీ అయింది. కాగా పుట్టిన ఆడశిశువు ఆరోగ్యంగా లేదని గమనించి ఆయన ఆ శిశువుకు సీపీఆర్ చేశాడు. అనంతరం మెరుగైన చికిత్స కోసం నీలోఫర్ దవాఖానకు పంపించారు. డెలివరీ కోసం మల్కాజిగిరి నుంచి శ్రీలక్ష్మి అనే మహిళ పీహెచ్‌సీకి వచ్చింది. అనంతరం ఆమెకు పీహెచ్‌సీ వైద్యులు కాన్పు చేశారు. ఆడశిశువు జన్మించి 2.6 కిలోల బరువు కలిగి ఉంది. శ్వాస పీల్చుకోవడంలో కొంత ఇబ్బంది ఉన్నట్లు గమనించిన డీఎంఅండ్‌హెచ్‌వో రాంకుమార్ తల్లిని శిశువును నీలోఫర్ దవాఖానకు తరలించారు. అక్కడ తల్లిబిడ్డలు క్షేమంగా ఉన్నారని సమాచారం.

## కారులో మంటలు..

కుత్బుల్లాపూర్,అక్టోబర్20: రన్నింగ్‌లో ఉన్న కారులో నుంచి ఒక్కసారిగా పొగలు రావడంతో పక్కకు ఆపి అప్రమత్తమయ్యేలోపే మంటలు చెలరేగిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ క్రిష్ణాపూర్ ప్రాంతానికి చెందిన జనార్ధన్ తన ఫోర్డ్‌కారులో మేడ్చల్ నుంచి సుచిత్ర వైపుకు వస్తుండగా కారు ఇంజిన్ నుంచి పొగలు కమ్ముకున్నాయి. సుచిత్ర చౌరస్తాలో పక్కకు ఆపి బయటకు వచ్చేంతలోపే మంటలు వ్యాపించాయి. డీఆర్ఎఫ్ బృందం ఘటనాస్థలానికి చేరుకొని మంటలు ఆర్పివేశారు. అయితే కారు ఇంజిన్‌లో నెలకొన్న సాంకేతికలోపంతోనే మంటలు చెలరేగి ఉండవచ్చని స్థానికులు అంటున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా ప్రమాదాన్ని ముందుగానే గ్రహించి జనార్ధన్ కారును పక్కకు నిలిపి బయటకు రావడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు.

## యువతి అదృశ్యం..

దుండిగల్,అక్టోబర్20: ఇంట్లోనుంచి బయటకు వెళ్లిన ఓ యువతి తిరిగి రాలేదు. ఈ సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాజులరామారం సర్కిల్, సూరారం డివిజన్ పరిధిలోని విశ్వకర్మకాలనీకి చెందిన నందాలాల్ శర్మ కూతురు ఖుషిశర్మ(21) డిగ్రీ చదువుతుంది. పండుగ నేపథ్యంలో నందాలాల్‌శర్మ ఇంటికి పెయింటింగ్ వేయిస్తున్నాడు. దసరా సెలవుల కావడంతో ఇంటివద్దనే ఉంటున్న ఖుషిశర్మ శుక్రవారం సాయంత్రం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఖుషీ ఆచూకీకోసం పరిసర ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.








